క్లుప్తంగా

మహిళా హక్కులను కాపాడుకుందాం



మాట్లాడుతున్న రజిత

రామగిరి: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందామని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రజిత అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంటనరీకాలనీలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎం.పద్మ, రేణుక, వసంత, శ్యామల, కనకలక్ష్మి, రాధ, సరోజన, విజయ, సావిత్రి, శాంతమ్మ పాల్గొన్నారు.

బీఎస్పీకి ‘ఈర్ల’ రాజీనామా

పెద్దపల్లిరూరల్: బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ జెడ్పీటీసీ ఈర్ల కొమురయ్య శుక్రవారం ప్రకటించారు. బీఎస్పీ రాష్ట్ర నాయకత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. బహుజనులు, బీసీల అభ్యున్నతికి పాటుపడుతుందని ఆశిస్తే.. ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా దొరలతో దోస్తీ చేయడం విచారకరమన్నారు. భవిష్యత్ నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ముత్తారం: మండలంలోని కేశనపల్లి, అడవిశ్రీరాంపూర్‌లో శుక్రవారం సీసీరోడ్డు పనులను మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ప్రారంభించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గ్రామాలకు మంజూరైన సీసీరోడ్డు పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, నాయకులు మద్దెల రాజయ్య, వజీద్‌పాషా, చొప్పరి ప్రేమలత, చిందం సదానందం, పెగడ కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం



జగత్‌మౌనీశ్వరాలయంలో కల్యాణం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ పాండవుల గుట్ట జగత్‌మౌనీశ్వరాలయంలో శుక్రవారం శ్రీగోవిందమాంబ వీరబ్రహేంద్రస్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతులు బసవత్తుల రాజమౌళి ఆచార్యులు, వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యులు, విద్యార్థులు వేదమంత్రాలతో కల్యాణతంతు జరిపించారు. మండల కేంద్రంలోని భవానీసహిత సిద్దేశ్వరాలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి



మాట్లాడుతున్న నాగరాజు

సుల్తానాబాద్: కేంద్రం నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ వికసిత్ భారత్ ప్రచార యాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రధాన కార్యదర్శులు పవన్, వెంకటేశ్, నాయకులు శేఖర్, చిట్టవేని సదయ్య, సతీశ్‌గౌడ్, ఈశ్వర్, సంపత్, సతీశ్, రాజేశ్, కనుకయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ర్యాలీ

యైటింక్లయిన్‌కాలనీ: ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు బుచ్చమ్మ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి అశోక్ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. నాయకులు పద్మ, కవిత, మంజుల, వసంత, భవాని, రమ, రాజేశ్వరి, కొమురక్క, లింగయ్య, స్వామి, నాగరాజు పాల్గొన్నారు.



గోదావరిఖనిటౌన్: కల్యాణంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దంపతులు



రామగుండం: రాయదండి శ్రీచిలుకల రామేశ్వరాలయంలో..



ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో జాగరణ ఉత్సవాలు

కైలాసవాసా.. అర్ధనారీశా



ధర్మారం: పూజల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

హరహర మహాదేవ శంభో శంకరా.. అంటూ ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు శివయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం ప్రభాతసేవ, ధ్వజారోహణం, అభిషేకం, బిల్వార్చన, క్షీరాభిషేకం, రుద్రాభిషేకం, పల్లకిసేవ నిర్వహించారు. శివాలయాల్లో శివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కల్యాణాన్ని తిలకించారు. శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ధర్మారం: పూజల్లో విప్ లక్ష్మణ్‌కుమార్



ఓదెల: ఉప్పరపల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో..



జూలపల్లి: రాజరాజేశ్వర ఆలయంలో కల్యాణం



సుల్తానాబాద్‌రూరల్: కాట్నపల్లిలో కల్యాణం



సుల్తానాబాద్ శివాలయంలో..



కమాన్‌పూర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు



కాల్వశ్రీరాంపూర్: సిద్దేశ్వరాలయంలో కల్యాణం



యైటింక్లయిన్‌కాలనీ: కల్యాణం



జ్యోతినగర్: పూజ చేస్తున్న అర్చకులు వామనశర్మ

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తున్న జీఎం వెంకటేశ్వర్లు

రామగిరి: మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు అన్నారు. సెంటనరీకాలనీ ఎంవీటీసీ నందు సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులతో కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత ఉపాధి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హాజరై మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. జీఎం మాట్లాడుతూ ప్రభావిత గ్రామాల యువతకు మగ్గం, టెక్స్‌టైల్స్, డైయింగ్, కూరగాయలు, పండ్లకు సంబంధించిన ఆర్గానిక్ కల్టివేషన్ తదితర విభాగాల్లో ఉచితంగా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. పరిసర ప్రాంతాల యువతకు స్వయం ఉపాధిలో ప్రోత్సాహం అందించాలన్నదే సింగరేణి సంస్థ లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ వివిధ నిధులతో పరిసర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఎన్నో రకాల పర్యావరణహిత, సామాజిక, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్వోటూ జీఎం డి.వైద్య, యూనియన్ ప్రతినిధులు ఎంఆర్‌సీ రెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, కృషివిజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న సన్నిధిలో చెన్నూర్ ఎమ్మెల్యే పూజలు

ఓదెల: మహా శివరాత్రి సందర్భంగా ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ శుక్రవారం పూజలు చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. అంతకుముందు ఆయనకు దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశంయాదవ్, వైస్‌చైర్మన్ బత్తుల రమేశ్‌బాబు స్వాగతం పలికి సన్మానించారు.

నానేస్తం ట్రస్టు సేవలు సమాజానికి ఆదర్శం

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదివిన 1987–88 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు నానేస్తం చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నానేస్తం ట్రస్ట్ సేవాభవనం, ట్రస్టు ద్వారా యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ట్రస్టు అధ్యక్షుడు శ్రీనివాస్, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సింధూజ, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, గౌరవ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, ట్రస్టు అధ్యక్షులు పెంట శ్రీనివాస్, కార్యదర్శి అశోక్, పూర్వ అధ్యక్షులు కట్ల సత్యనారాయణ, భూర్ల వెంకటేశ్వర్లు, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్సై శ్రీధర్, సభ్యులు నారాయణ, రాములు, వీరస్వామి, సుధాకర్‌రావు, శంకర్ పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ఎలిగేడు: మహిళల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సాపూర్‌లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో



ట్రస్టు సేవా భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సీసీరోడ్డు, ఎస్సీ కమ్యూనిటీహాల్ సీడీపీ నిధులు రూ.5లక్షలు, నారాయణపల్లి, ముప్పిరితోటలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షల చొప్పున, లాలపల్లిలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ రూ.10లక్షలు, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.10లక్షలతో సీసీరోడ్డుకు, బుర్హాన్‌మియాపేటలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5లక్షలు, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, సుధాకర్‌రెడ్డి, వెంకటసత్యం, వెంకటేశ్‌గౌడ్, రంగు శ్రీనివాస్, కొండ తిరుపతి, పెద్ది కుమార్, కొండయ్య, దేవరాజ్, ముత్యం శంకరయ్య పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే..

అంతర్జాయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని లాలపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో మహిళలతో ఎమ్మెల్యే విజయరమణారావు కేక్ కట్ చేశారు.

సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మండలంలోని ఉప్పరపల్లెలో రూ.10లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు.

గ్రామాలాభివృద్ధే ధ్యేయం

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాలాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని కందునూరిపల్లెలో ఉపాధి నిధులు రూ.5లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నాయకులు పన్నాల రాములు, ప్రకాశ్‌రావు, మహేందర్, పన్నాల తిరుపతి, శేఖర్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని నిట్టూరు, నిమ్మనపల్లి, పెద్దబొంకూర్, పెద్దకల్వల గ్రామాలతో పాటు పట్టణంలోని గుండంకట్ట, రంగంపల్లి, చందపల్లిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

ఎలిగేడు మండలంలో..

ఎలిగేడు: మండలంలోని లోకపేట, ఎలిగేడు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సంపత్‌కుమార్ తెలిపారు.

ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ పరిధిలో..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు.

అంతర్గాం మండల పరిధిలో..

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి సబ్‌స్టేషన్‌లో శనివారం పునరుద్ధరణ పనులు నేపథ్యంలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం 2.30 వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని ఎన్‌పీడీసీఎల్ ఏఈ ఆశ శంకర్ తెలిపారు.

గోదావరిఖనిటౌన్: శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 33కేవీ లైన్‌లలో చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతు పనుల కారణంగా గౌతమీనగర్, పీజీ సెంటర్, రాంమందిర్ ఏరియా, జనగామ, అల్లూరు విద్యుత్ ఉప కేంద్రాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ అడిచెర్ల శ్రీనివాస్ తెలిపారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి అధ్యక్షుడిగా కమల్

పెద్దపల్లిరూరల్: ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి అధ్యక్షుడిగా పట్టణ ప్రముఖ వ్యాపారి కమల్ కిషోర శారడ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ మస్రత్, గౌరవ సలహాదారుగా మాడూరి వినోద్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ప్రతినిధులుగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే విజయరమణారావుతో పాటు పట్టణ ప్రముఖులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అభినందించారు.

పేదల కోసమే కేంద్ర పథకాలు

జూలపల్లి: పేదల సంక్షేమానికే కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వికసిత భారత్ ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న పథకాలను మొబైల్ వాహనం ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు భూసారపు రవీందర్‌గౌడ్, కోడూరి రాజేశ్వర్, గంగారెడ్డి, ఆవుల రాజు, అమరగాని ఎల్లేశ్, అనిల్, అజయ్ తదితరులు ఉన్నారు.

11న ఓదెల దేవస్థానంలో వేలం

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో 11న సోమవారం ఉదయం 11గంటలకు ప్యాలాలు, పుట్నాలు విక్రయించే హక్కు, వాహనాల పార్కింగ్ కోసం వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బి.సదయ్య తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ధరావత్ సొమ్ము నగదు రూపంలో గానీ, మల్లికార్జునస్వామి పేరిట డీడీ తీసి చెల్లించాల్సి ఉంటుందని ఈవో పేర్కొన్నారు.

‘పది’ విద్యార్థులకు వీడ్కోలు

సుల్తానాబాద్: పట్టణంలోని వివేకానంద పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శన అలరించింది. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకిషన్ ప్రసాద్, ఉమారాణి కరస్పాండెంట్‌లు సుజాత, రవీందర్, మునీందర్ ప్రిన్సిపాల్‌లు మధుసూదన్ రెడ్డి, చందు, కిరణ్, రజిత, శాన్వి పాల్గొన్నారు.


రామాలయంలో ‘తల్లీ నీకు వందనం’

గోదావరిఖనిటౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం గోదావరిఖని నృత్యఖని ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తల్లీ నీకు వందనం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.

ముగ్గురు ఎస్సైల బదిలీ

గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ మల్టీజోన్ ఐజీ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. భూపాల్‌పల్లి ఎస్సైగా పనిచేస్తున్న సీహెచ్ శ్రవణ్‌కుమార్‌ను సుల్తానాబాద్ ఎస్సైగా, సుల్తానాబాద్ ఎస్సైగా పనిచేస్తున్న ఎ.విజేందర్‌ను కమిషనరేట్ సీఎస్‌బీ ఎస్సైగా, సీఎస్‌బీ ఎస్సైగా పనిచేస్తున్న జి.హరిశేఖర్‌ను భూపాల్‌పల్లి జిల్లా వీఆర్‌కు బదిలీ చేశారు.

కార్మిక నాయకులకు సన్మానం



సన్మానిస్తున్న హెచ్ఎంఎస్ నాయకులు

రామగిరి: హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, సెంట్రల్ కమిటీ సభ్యులు గోశిక అశోక్‌ను శుక్రవారం ఆర్జీ–3, ఏపీఏ హెచ్ఎంఎస్ కమిటీ ఆధ్వర్యంలో సెంటనరీకాలనీ హెచ్ఎంఎస్ కార్యాలయంలో సన్మానించారు. రియాజ్ అహ్మద్ ఇంటర్నేషనల్ కార్మిక రత్న, గోశిక అశోక్‌కు జాతీయ స్థాయిలో కార్మికరత్న అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించారు. హెచ్ఎంఎస్ అధ్యక్షుడు జక్కుల నారాయణ పాల్గొన్నారు.

శంకరదాసమయ్య ఉత్సవాలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలో మేరు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శంకరదాసమయ్య ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని ఆలయాలకు శోభాయాత్రగా వెళ్లి పూజలు చేశారు.

జూనియర్ అసిస్టెంట్లకు ముగిసిన శిక్షణ



జూనియర్ అసిస్టెంట్లతో అధికారులు

గోదావరిఖని: జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఆర్జీ–2 వీటీలో రామగుండం రీజియన్‌లోని ఆర్జీ–1, 2, 3, ఏఎల్‌పీతో పాటు భూపాల్‌పల్లి ఏరియాలకు కొత్తగా ఎంపికైన ఎక్స్‌టర్నల్ 22మంది అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేశారు. ఐదు రోజుల పాటు నేర్చుకున్న విషయాలను విధి నిర్వహణలో పాటిస్తూ సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఎస్వోటూ జీఎం బచ్చ రవీందర్ కోరారు. కార్యక్రమంలో వీటీసీ మేనేజర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ఆర్జీ-3 జీఎం ఎస్.సుధాకర్‌రావు

రామగిరి: సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజీన్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సెంటనరీకాలనీ సీఎస్‌సీవోఏ క్లబ్‌లో కార్పొరేట్ హెచ్ఆర్‌డీ విభాగం ఆధ్వర్యంలో అధికారులకు, ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జీఎంలు హాజరై మాట్లాడారు. సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజీన్ గురించి ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. సింగరేణిలో సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజీన్ అమలు పర్చడం ద్వారా సంస్థ వ్యాపారం పెరుగుతుందన్నారు. ఐటీ డీజీఎం శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ గురించి వివరించారు. ఏరియా ఇంజనీర్లు పి.ఎలీషా, సీతారామం, ఎస్వోటూ జీఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ అధికారి సీ.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్టు అధికారి ఎన్.రమేశ్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, ఐటీ విభాగం అధికారి ఆర్.రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రతీ మహిళ ఉన్నతస్థాయికి ఎదగాలి



స్వీట్లు పంపిణీ చేస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: మహిళలు లక్ష్యాన్ని ఎంచుకుని అందుకు అనుగుణంగా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు స్వీట్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ చేశారు. ఎస్వోటూ జీఎం రామ్మోహన్, సివిల్ ఏజీఎం నాగేశ్వర్‌రావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్, అధికారులు దుర్గప్రసాద్, శ్రీనివాస్, వసంత్‌కుమార్, రాంచందర్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



రామగుండం: కేక్ కట్ చేస్తున్న మహిళా ఉద్యోగులు

సుల్తానాబాద్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఆమెను సన్మానించారు.

రైల్వే ఆర్‌వోహెచ్ షెడ్‌లో మహిళా దినోత్సవం

రామగుండం: రామగుండం రైల్వే ఓవర్ హాలింగ్ షెడ్‌లో మహిళా ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. పని ప్రదేశంలోనే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. వేడుకల్లో క్యారేజీ అండ్ వ్యాగన్ (సీఅండ్‌డబ్ల్యూ) డిపో ఇన్‌చార్జి పాపారావు, ద.మ.రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ రామగుండం బ్రాంచి చైర్మన్ అజ్మీరా వీరన్ననాయక్ ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

రామగిరి: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. డీఎల్‌పీవో శంకర్, ఎంపీటీసీ దర్ముల రాజసంపత్, మాజీ సర్పంచ్‌లు పల్లె ప్రతిమ, బొగె లింగయ్య, కార్యదర్శి ఎం.ఎ.కరీమా బేగం, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



రామగిరి: సన్మానిస్తున్న డీఎల్‌పీవో శంకర్